పత్రికాప్రకటన కాకినాడ డిసెంబరు 27, 2019.

క్రీడలు మానసికోల్లోసానికి, శరీరదారుడ్యానికితోడ్పాటునిస్తాయని రెవిన్యూ ఉద్యోగులు క్రీడల్లో పాల్గొని పనిఒత్తిడిని తగ్గించుకోవాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి సూచించారు. శుక్రవారంనాడు కాకినాడ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 9వ రెవిన్యూ క్రీడలను జిల్లా కలక్టరు జ్యోతిప్రజ్వలన గావించి లాంచనంగా ప్రారంభించారు. తొలుత క్రీడా కారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగుల పని భారం వల్ల వచ్చే మానకవత్తిడి తగ్గించి వారి ఆరోగ్యపరిరక్షణకు క్రీడలు ప్రధానప్రాత వహిస్తాయన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు 3రోజులపాటు రెవిన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 28వ తేదీన విజయవాడ రెవిన్యూ శాఖ చీఫ్ కమీషనర్ ఆఫ్ భూపరిపాలనాధికారి ముఖ్య అతిధిగా పాల్గొని క్రీడలను ప్రారంభిస్తారన్నారు. అదే విధంగా ఈ నెల 29వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి మరియు రెవిన్యూ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు, జిల్లాలోని ఇతర మంత్రులు, శాసనమండలి సభ్యులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొననున్నారని కలక్టరు తెలిపారు. ఈ రెవిన్యూ క్రీడల్లో జిల్లాలోని 7 రెవిన్యూ డివిజన్స్, కలక్టరేట్ యూనిట్ల నుండి డిప్యూటీ కలక్టర్ల నుండి విఆర్ఓ స్థాయి వరకు సుమారుగా వెయ్యి మంది వరకు పాల్గొంటారన్నారు. ఈ మూడు రోజుల పాటు క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే పురుషులకు క్రికెట్, టెబుల్ టెన్నీస్ సింగిల్, డబుల్, చెస్, క్యారమ్స్, షెటిల్ బ్యాంట్మెంటన్ బాస్కెట్ బాల్, పుట్ బాల్, టగ్ ఆఫ్ వార్ నిర్వహించబడునన్నారు. అదే విధంగా మహిళలకు సింగిల్, డబుల్ క్యారమ్స్, చెస్, టెన్నీక్వాయిట్, షెటిల్ బ్యాట్మింటన్, టెబుల్ టెన్నీస్, త్రోబాల్, టగ్ ఆఫ్ వార్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత కలక్టరు 9వ రెవిన్యూ స్పోర్ట్స్ మీట్-2019 బుక్ లెట్ను ఆవిష్కరించారు. అనంతరం 100 మీటర్లు పురుషులు, మహిళలు పరుగు పందాలను ప్రారంభించారు. అనంతరం రామచంద్రపురం- రాజమహేంద్రవరం వాలీబాల్ పోటీలను కలక్టరు, జాయింట్ కలక్టరు కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ, జెసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, రాజమహేంద్రవరం, రంపచోడవరం సబ్-కలక్టర్లు మహేష్ కుమార్ ఆర్,ప్రవీణ్ ఆదిత్య, తాహసిల్దార్లు, తదతరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)